**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:72 | volume: 1, Issue:72 | శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ప్రారంభం




ముంబై : ముంబై మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి చరిత్రలో నేటి రోజు ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ఘనంగా ప్రారంభించారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ భారతదేశ పట్టణాభివృద్ధికి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తెరవనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ?19,650 కోట్ల భారీ వ్యయంతో 2,866 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ ఎయిర్‌పోర్ట్ కమలం ఆకారంలో ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. భారత నిర్మాణ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే విధంగా ఆధునిక సాంకేతికతతో నిర్మించబడిన ఈ విమానాశ్రయం, దేశ ఆవిష్కరణ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని పేర్కొన్నారు. నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ప్రారంభం ద్వారా ముంబై మెట్రోపాలిటన్ ప్రాంత కనెక్టివిటీ మరింత బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ముంబై, థానే, నవి ముంబై, రాయగడ్ ప్రాంతాలు వేగవంతమైన రవాణా సదుపాయాలు పొందనున్నాయని, పర్యాటక రంగానికి భారీ ఉత్సాహం లభించనుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలు విస్తరించనున్నాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్మార్ట్ సిటీ ప్రణాళికలు ఇప్పటికే రూపుదిద్దుకుంటున్నాయి. ఐటీ, పరిశ్రమ, గృహవసతి రంగాల్లో భారీ అభివృద్ధి జరుగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆధునిక మెట్రో లైన్లు, బిజినెస్ జోన్లు, కార్పొరేట్ హబ్‌లు నిర్మాణ దశలోకి అడుగుపెడుతున్నాయని సమాచారం. ఈ ఎయిర్‌పోర్ట్ కేవలం రవాణా మౌలిక సదుపాయం మాత్రమే కాకుండా "న్యూ ఇండియా %-% మోడ్రన్ ఇండియా" దిశగా ముందడుగు వేస్తున్నదని ప్రధాని మోదీ హైలైట్ చేశారు. స్వదేశీ సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ భారత్ ప్రపంచ స్థాయి మౌలిక వసతుల నిర్మాణంలో ముందంజలో ఉన్నదనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తుందని ఆయన చెప్పారు. రెండో, మూడో దశలు పూర్తవగానే ఇది పశ్చిమ భారతదేశంలో అతిపెద్ద ఎయిర్ హబ్‌గా మారబోతోందని అధికారులు తెలిపారు. రోజుకు లక్షలాది ప్రయాణికులను సేవలందించే సామర్థ్యంతో దీనిని అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. సమగ్రంగా చూస్తే, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం కాదు, భారత స్వప్నాలకు ఓ రన్‌వే, ముంబై ప్రగతికి ఓ ఇంజిన్, ఆర్థిక అభివృద్ధికి ఓ గేట్‌వేగా నిలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే..
- రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి...
- బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ...
- బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా...

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో



వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.మరోవైపు, జీవో-9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై కీలక సమీక్ష



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారితో కలిసి హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో మాట్లాడిన అధికారులు, మంత్రివర్యులు హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా, సమయపాలనతో వేగంగా ప్రారంభించాలనే ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టుల ప్రణాళిక నుండి అమలు వరకు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు నేరుగా ఉపయోగకరంగా ఉండే మార్గాలను గుర్తించి ముందుగా పనులు ప్రారంభించాలని సూచించారు. అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సమగ్రమైన ప్రాతినిధ్యం కల్పిస్తూ రోడ్ల ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అభివృద్ధి ఒక్క ప్రాంతానికే పరిమితమవకుండా సమతౌల్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణానికి కట్టుబడి ఉండాలని మంత్రివర్యులు సూచించిన సందర్భంగా, సమావేశం నిర్మాణాత్మక చర్చలతో కొనసాగింది.

## జీవో 9పై హైకోర్టు జోక్యం



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వేళ, బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి ప్రధాన చర్చగా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కోర్టు జోక్యం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చలకు దారి తీసింది. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం, రిజర్వేషన్ల అంశంపై తాత్కాలికంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సూచిస్తూ, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన రోజునే స్టే విధించడంతో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జడ్పీటీలతో పాటు కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ కూడా నిలిచిపోయే అవకాశం స్పష్టమవుతోంది. బీసీ రిజర్వేషన్ల పెంపు సామాజిక న్యాయం దిశగా తీసుకున్న అడుగని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. బీసీ వర్గాలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయాన్ని ప్రభుత్వం అందించాలని ప్రయత్నిస్తోందని అధికార వర్గాలు వాదిస్తున్నాయి. అయితే ప్రతిపక్షాలు మాత్రం దీనిని పూర్తిగా రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయంగా ప్రచారం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో ఉన్న పార్టీలకు ఈ స్టే అనుకోని విధంగా బ్రేక్ వేసింది. ఇప్పటికే జిల్లా స్థాయిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమై ఉండగా, హైకోర్టు ఉత్తర్వులతో పరిస్థితి క్లిష్టంగా మారింది. బీసీ సంఘాలు, సమాజ ప్రతినిధులు కోర్టు తీర్పును జాగ్రత్తగా పరిశీలిస్తూ, తమ వాదనలు ప్రభుత్వానికి తెలియజేయాలని సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ వర్గాలు ఈ వ్యవహారంపై న్యాయపరమైన దృక్కోణంలో సమగ్రంగా స్పందించేందుకు సన్నాహాలు ప్రారంభించాయి.రాష్ట్ర రాజకీయాల్లో బీసీ ఓటు బ్యాంక్ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ రిజర్వేషన్ వివాదం వచ్చే రోజుల్లో మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ల అమలుపై తుది తీర్పు వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయి, రాజకీయ నేతల పర్యటనలు, సమావేశాలు, బహిరంగ సభలు ఇప్పుడు కొత్త దిశగా మలుపు తిరిగే అవకాశముంది.

## మళ్లీ ముకేశ్ నంబర్-1

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది. ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్ డాలర్లు) పడిపోయి 1 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.

## బస్ ఛార్జీలు తగ్గించాలి



**- బీఆర్ఎస్ 'చలో బస్ భవన్' కార్యక్రమంతో ఆందోళన జోరు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో 'చలో బస్ భవన్' పేరుతో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.మెహదీపట్నం నుండి బస్ భవన్ వరకు బస్సు ప్రయాణం రూపంలో ఆందోళన చేపట్టారు. ప్రజలపై భారం మోపే విధంగా ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు సామాన్యుడు భరించలేనివని, పేద ప్రజలకు బస్సు ప్రయాణం కూడా భారంగా మారిందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, "ప్రజా సౌకర్యాల కోసం నడిచే ఆర్టీసీని లాభాపేక్షతో నడపడం ప్రజాప్రతినిధులకు సరికాదు" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి విద్యుత్, ఇంధనం, బస్సు చార్జీలు ఇలా ఒక్కో రంగంలో ఒక్కొక్కటి పెంచుతూ ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టేసిందని ఆరోపించారు. మెహదీపట్నం డిపో వద్ద పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ కండువాలు ధరించి నినాదాలు చేస్తూ బస్సులెక్కారు. బస్సు ఛార్జీలు తగ్గించే వరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే ఆర్టీసీ కార్యాలయాల ముట్టడికైనా వెనుకాడబోమని పార్టీ నేతలు హెచ్చరించారు. ప్రజల కోసం జరిపే ప్రతి ఉద్యమంలో బీఆర్ఎస్ ముందుంటుందని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిలువరించే బాధ్యత తమదేనని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంతో హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోరు కనిపించింది. ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది.

## రన్‌వే నుంచి జారిన ప్రైవేట్ విమానం




లక్నో: టేకాఫ్ అవుతున్న ప్రైవేట్ విమానం రన్ వే నుంచి జారింది. రన్ వే పక్కన్న ఉన్న గడ్డిలోకి అది దూసుకెళ్లింది. ఆ ప్రైవేట్ విమానంలో ఉన్న ప్రముఖులకు ప్రమాదం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో జెట్ సర్వ్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వీటీ డే జెట్ విమానం మొహమ్మదాబాద్ ఎయిర్‌స్ట్రిప్ నుంచి బోఫాల్‌కు బయలుదేరింది. అయితే టేకాఫ్ అయిన వెంటనే ఆ విమానం అదుపుతప్పింది. రన్ వే నుంచి సుమారు 400 మీటర్లు జారింది. పక్కనే ఉన్న గడ్డి ప్రాంతంలోకి దూసుకెళ్లి ఆగింది. కాగా, వుడ్‌పెకర్ గ్రీనాగ్రి న్యూట్రియంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అరోరా, ఎస్‌బీఐ హెడ్ సుమిత్ శర్మ, బీపీవో రాకేష్ వంటి ప్రముఖులు ఈ ప్రైవేట్ జెట్ విమానంలో ఉన్నారు. అయితే ప్రమాదం తప్పడంతో వారంతా సురక్షితంగా బయటపడ్డారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు



**-ఎస్సై ప్రవీణ్ కుమార్...**

**మునగాల అక్టోబర్ 09(మన వార్త ప్రతినిధి)** సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు. సోషల్ మీడియాని పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరు పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని, లేనియెడల వారిపైన, గ్రూప్ అడ్మిన్ ల పైన కేసులు నమోదు చేస్తామని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత...**

**-ఏడు జడ్పీటీసీ స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు...**

**-ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన...**

**వేములవాడ, అక్టోబర్ 09 ( మన వార్త ప్రతినిధి** రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.





## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-కలెక్టర్ ఎం. హరిత...**

**-బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ...**

**బోయినపల్లి, అక్టోబర్ 09 ( మన వార్త ప్రతినిధి)** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయిన పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.



## అశ్వాపురంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు ఎన్నికల కోడ్ అమలు పర్యవేక్షణ



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ,అక్టోబర్ 9 ,మన వార్త ప్రతినిధి :**

భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐఏఎస్ గురువారం అశ్వాపురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన కార్యాలయ రికార్డులు, హాజరు పుస్తకాలు, ప్రజా సేవల అమలు విధానాలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను సమీక్షించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతమైన సేవలందించాలని అధికారులకు సూచనలు చేశారు. తదుపరి, సబ్ కలెక్టర్ అశ్వాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల%–%2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఎవరు అయినా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. తనిఖీ మరియు పర్యవేక్షణ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం టీబీ ముక్త్ భారత్ క్యాంప్



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి) అక్టోబర్ 9:** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు, జిల్లా క్షయ నివారణ అధికారి సూచనల ప్రకారం బాబు క్యాంప్ ఆరోగ్య కేంద్రంలో “టిబి ముక్త భారత్” ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. శిబిరాన్ని సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి ఎలర్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా వైద్యులు డాక్టర్ శ్రావణి మరియు హెచ్.ఇ.వో. పున్నమయ్య మాట్లాడుతూ బలహీనంగా ఉన్నవారు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు, వయస్సు పైబడినవారు, అలాగే తాగుడు, గుట్కాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడినవారికి ముందస్తు జాగ్రత్తగా ఊపిరితిత్తుల ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అందులో నార్మల్, అబ్‌నార్మల్ రిపోర్టులను బట్టి సంబంధిత రోగులను జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సుజాత, రోజా, ఆశా కార్యకర్తలు పద్మ, ఎక్స్‌రే కోఆర్డినేటర్ బట్టు వెంకటేశ్వర్లు, టిబి హెచ్ఐవి సూపర్వైజర్ రఫేల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు...



**-త్వరగా పనులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్న రైతులు...**


**చిన్న శంకరంపేట అక్టోబర్ 9 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరం పేట మండలం సూరారంగ్రామ శివారులోని అనంతపద్మనాభ స్వామి దేవాలయం వద్ద గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో సూరారం చందంపేట గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి, సూరారం పంచాయతి పరిధిలోని పిట్టల వాడ, గిరిజన తండా, ప్రజలు సూరారం గ్రామానికి వచ్చి పోలన నానా తంటాలు పడుతున్నారని, సూరారం గ్రామానికి చెందిన చాలామంది రైతుల వ్యవసాయ భూములు అటవీ ప్రాంతంలో ఉండడంతో ఈ రోడ్డు నుండి వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు, ఎండాకాల సమయంలో కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని వర్షాలు పడుతున్న సమయంలో రోడ్డు పనులు చేపట్టడం చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు వాపోయారు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని త్వరగా పనులు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ ను ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోయారు, సూరారం గ్రామం నుండి తమ పంట పొలాలకు వెళ్లాలన్న పశువులు గోర్లు మేకలను మేత కోసం అడవికి తీసుకుపోవాలన్న ఇబ్బందుల పడుతున్నామని, రోడ్డు కొట్టుకపోవడంతో రైతులు రాత్రిపూట తమ పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ త్వరగా పనులు చేపట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం నుండి మేకలను గొర్రెలను అడవికి తీసుకెళ్తుండగా పలు గొర్రెలు నీటిలో కొట్టుకపోవడం జరిగిందని మనుషులు సైతం కొట్టుకుపోయారని వారు తెలిపారు, వేసిన పంట కోతకు రావడం జరిగిందని పొలాల దగ్గరికి వెళ్లాలంటే రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

## బిఆర్ఎస్ కు షాక్ కాంగ్రెస్ లో చేరిన మాజీ జెడ్పిటిసి...



**చిన్న శంకరం పేట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది చిన్న శంకరంపేట మండల మాజీ జెడ్పిటిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతరాజు రమణ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సాన సత్యనారాయణ మాజీ జడ్పిటిసి పోతరాజు రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుందని వారు తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామని వారన్నారు, గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి కొన్ని కారణాలవల్ల బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, పార్టీలో ఇష్టం లేకున్నా పార్టీ కోసం పనిచేయడం జరిగిందని తాను చిన్నతనంలో నుండే కాంగ్రెస్ పార్టీలో ఉండడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని పోతరాజు రమణ తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల శాఖ అధ్యక్షులు సానా సత్యనారాయణ, ప్రభాకర్,రాజ్ కుమార్ గౌడ్,అక్బర్,రాజశేఖర్ రెడ్డి, అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం వినియోగదారు సహకరించాలి...



**-రామయంపేట ఏడి ఆదయ్య...**

**చేగుంట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలో నేడు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కరెంటు సరఫరా ఉండదు అని రామయంపేట ఏడి ఆదాయ్య తెలపడం జరిగింది చేగుంట సబ్‌స్టేషన్‌లో 132కె విలో రిపేర్ ఉన్నందున 33 కె వి న్యూ బోనల్ ఫీడర్ లైన్ పనులకు చేయడానికి 132 కె వి చేగుంట సబ్‌స్టేషన్‌లో విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుంది అందువల్ల, 33కె వి ఎల్దుర్తి, 33కె వి చేగుంట, 33కె వి అనంతసాగర్,33కె వి బోనాల్, 33కె వి చంద్రంచల్, ఆర్ఎస్ జి , పయనీర్, డెక్కర్, చేగుంట సెక్షన్‌లోని 33/11కె వి చేగుంట, అనంతసాగర్,చందాయిపేట, కర్నాల్‌పల్లి, గొల్లపల్లి మరియు కాసన్‌పల్లి సబ్‌స్టేషన్‌లలోని అన్ని 11 కె వి ఫీడర్‌లలో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. కాబట్టి, అన్ని పారిశ్రామిక, గృహ మరియు వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అపోలో ట్యూబ్స్ పరిశ్రమ ముందు కొనసాగుతున్న కార్మికుల సమ్మె...




**-వినూత్న రీతిలో అర్థనగ్న ప్రదర్శన చేపట్టిన కార్మికులు...**

**చేగుంట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )** అపోలో ట్యూబ్స్ పరిశ్రమ ముందు చేపట్టిన కార్మికుల సమ్మె నేడు మూడో రోజుకు చేరుకుంది,చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ ఐరన్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో సమ్మెబాట పట్టారు సమ్మె నేటికీ మూడో రోజు చేరుకుంది సమ్మెలో భాగంగా నేడు అర్ధనగ్నప ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు, స్థానికంగా పర్మినెంట్ అయిన 69 మంది కార్మికులను అక్రమంగా బదిలీ చేశారని వెంటనే ఆ బదిలీలను రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు, యాజమాన్యం మొండివైఖరి విడనాడాలని, అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, కార్మికులు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి భద్రత సౌకర్యాలు లేవని, పరిశ్రమ యాజమాన్యాన్ని పలుమార్లు అడిగిన స్పందించలేదని, కనీస మౌలిక వసతులు కూడా పరిశ్రమలలో లేవని, స్థానికంగా పర్మినెంట్ అయిన 69 మంది కార్మికులను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయకూడదని వారన్నారు, యాజమాన్యం కార్మికులతో చర్చించి ఎట్టి పరిస్థితుల్లో బదిలీలను వెంటనే రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు, పరిశ్రమలో కార్మికులకు సంబంధించిన వసతులు సరిగా లేవని యాజమాన్యానికి అడగడంతోనే బదిలీలు చెప్పడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమం లో BMS జనరల్ సెక్రటరీ కుల్ల నర్సింలు, కుంట రాజ్ కుమార్,చవాన్ సురేష్, కుమార్, శ్రీనివాస్, నవీన్ యాదవ్, పెద్దకృష్ణ, సునీల్ పాస్వాన్ మరియు యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు రోడ్డు లోని ఏటీసీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ అక్టోబర్ 9(మనవార్త ప్రతినిధి ):** శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.గురువారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ,కాజీపేట,వరంగల్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు.ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీలలో కోర్సులకు అనుగుణంగా మిషనరీ, టూల్స్ అన్ని అందుబాటులో ఉండాలని అన్నారు. అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు.ఏటిసి విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వనరులు సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు,హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ ఏటీసీ ప్రిన్సిపల్ జి.సక్రు,కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్చార్జి ఓంకార్, టీజీఐఐసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన సీపీ



**హనుమకొండ అక్టోబర్ 9(మనవార్త ప్రతినిధి):** యం.బి.బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు.కొద్ది రోజుల క్రితం యం. బి.బి.ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హోంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు,మరో హోం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని,తమ పిల్లలు యం. బి.బి.ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్,ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య,ఆర్.ఐ చంద్రశేఖర్ తో హోం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీసీ యశోద...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి సిసి యశోద ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మే మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని విక్రయించుకోవాలని ఆమె రైతులను కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్ పుస్తకం, ఆధార్ కార్డు, వ్యవసాయ అధికారుల నుండి దృవీకరణ పత్రాలను, తీసుకురావాలని ఏ గ్రేడ్ రకానికి 2389, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు, క్వింటాలుకు చెల్లించడం జరుగుతుందని సన్న రకం దాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు జయమ్మ కార్యదర్శి విజయ కోశాధికారి వనిత, లక్ష్మి, బాలమని, సుజాత మరియు CC యశోధ మేడం గారు VOA లు నాగరాజు , ఊర్మిళ మరియు రైతులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు...

**-తహసిల్దార్ రజని కుమార్ కి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు...**

**రామాయంపేట అక్టోబర్ 9 ( మన వార్త ప్రతినిధి )** మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయలపూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 400 మంది రైతులు ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీగా రామాయంపేట మండల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.తహసిల్దార్ రజని కుమారికి వినతిపత్రం అందచేశారు, గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్థలం చాలా చిన్నదిగా ఉండటంతో అక్కడ ధాన్యం ఆరబెట్టడం సాధ్యమవడం లేదని తెలిపారు.రైతులు రోడ్లపై, పొలాల మధ్య ధాన్యం ఆరబెడుతుండటంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, పోలీసుల నుంచి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే గ్రామంలోని ఎల్లమ్మ గుడి మరియు హనుమాన్ గుడి సమీపంలో ఉన్న సర్వే నంబర్ 881లోని ప్రభుత్వ స్థలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారు తహసిల్దార్కు విజ్ఞప్తి చేశారు, అధికారులు వెంటనే స్పందించి సర్వే నంబర్ 881లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## వాగ్దేవి కళాశాలలో ఎంబీఏ నూతన సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్



**హనుమకొండ అక్టోబర్ 9(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎంబీఏ లో చేరిన నూతన సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ మరియు ఇండక్షన్ కార్యక్రమాన్ని 9 అక్టోబర్ నాడు ప్రారంభించారు.ఈ ఇండక్షన్ ప్రోగ్రాం 9 అక్టోబర్ గురువారం నుండి 14 అక్టోబర్ వరకు నిర్వహిస్తున్నట్లుగా కళాశాల ఎంబీఏ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. కృష్ణమాచారి తెలిపారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ కమలాకర్ గంటి మాట్లాడుతూ,విద్యార్థులు జాబ్ క్రియేటర్స్ గా ఎదగాలని, ఇంప్లిసిట్ అండ్ ఎక్స్ప్లిసిట్ నాలెడ్జ్ గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శుభం ఆయిల్స్ వ్యవస్థాపకులు వినోద్ గోయల్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని మన జీవితంలో ఒక భాగంగా భావించి సాధన చేసి జ్ఞానాన్ని పొందాలని సూచించారు.ఎంబీఏ ఫార్మర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. రాజిరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు మేనేజీరియల్ స్కిల్స్ ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ ఐదు రోజులు జరగబోయే ఓరియంటేషన్ అండ్ ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా వివిధ కంపెనీల వ్యవస్థాపకులు మరియు రిసోర్స్ పర్సన్స్ ని ఆహ్వానించి, కళాశాల ఎంబీఏ విద్యార్థులకు వివిధ మేనేజ్మెంట్ రంగాల్లో నైపుణ్యతను పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ ఎస్. మహేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.శేషాచలం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి .హరేందర్ రెడ్డి, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్.రాజాప్రసాద్, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్. పి .సుగుణాకర్ రెడ్డి, ఏ.రజిన్ కుమార్,బి.కిషోర్ కుమార్, టి .అనూష,డాక్టర్.డి.ప్రేమ్ కుమార్, సిహెచ్ .కరుణ,డాక్టర్ బి. చంద్రకళనాయక్, ఎస్.శాంభవి, డాక్టర్ ఎం.అరవింద,డాక్టర్ సిహెచ్. స్వాతి,డాక్టర్ కిన్నెర వెంకటేశ్వర్లు,డాక్టర్ శ్రీకాంత్ వర్మ ,టిపిఓ ఆకాష్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వాగ్దేవి కళాశాలల ఫౌండర్ డాక్టర్ సిహెచ్. దేవేందర్ రెడ్డి, మరియు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ .వాహిని దేవి తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మోసంపై నిలదీయాలి...

**-జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు...**

**-ఇల్లంతకుంటలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 09 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల కాలంలో ప్రజలకు ఇవ్వాల్సిన ఆరు గ్యారెంటీల బాకీ కార్డును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తో కలిసి జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు గురువారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జెడ్పి మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే దురుద్దేశ్యంతో 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ఎగ్గొట్టారని, రైతు భరోసా కింద నాలుగు ఎకరాల రైతుకు ప్రభుత్వం 76 వేల రూపాయలు బాకీగా ఉందని తెలిపారు.ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేశారని,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు శఠగోపం పెట్టిందని అన్నారు.గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు నిర్వహించిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా ఆగం చేస్తోందని విమర్శించారు.విద్యార్థినులకు స్కూటీ ఇస్తామని మోసం చేశారని, విద్యాభరోసా ద్వారా 5 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదని అన్నారు.మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామన్నారు కానీ రాష్ట్రంలోని ఒక్కో మహిళకు 55 వేల రూపాయలు ప్రభుత్వం బాకీగా ఉందన్నారు.ఆసరా పెన్షన్ 4000 రూపాయలు ఇస్తామని చెప్పి గతంలో ఉన్న 2000 రూపాయలకే పరిమితమైందని,వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి 4000 రూపాయలకే ఇస్తున్నారని అన్నారు.కళ్యాణలక్ష్మీ ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం హామీ నెరవేర్చలేదని అన్నారు.గతంలో కేసీఆర్ ఉన్నంతకాలం యూరియా కొరత రాలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్ కు ఓటు వేయకూడదని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందజేస్తామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని వేణు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి,నాయకులు కేతిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకటరెడ్డి,ఉదుతల వెంకన్న,కముటము రాములు,బిల్లవేని పర్శరాం,సత్యనారాయణరెడ్డితడ్కపెల్లి భూమయ్య,సావనపెల్లి అనీల్,పాశం రాజు,కళావతి,ఏనుగుల బుచ్చిరెడ్డి,పట్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి




**-డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య...**

**హనుమకొండ అక్టోబర్ 9(మనవార్త ప్రతినిధి):** కేంద్ర,రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు.జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశం లో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని.12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301 ) పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472 ) బూతులు ( 17)బస్టాండ్లు,రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని,జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు.ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గురువారం జూమ్ ద్వారా వైద్యాధికారులు,సూపర్వైజర్స్ తో డీఎంహెచో,డీఐఓ సమావేశం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహశీల్దార్ శివప్రసాద్...



**చేగుంట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండలం లో గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని 17గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు క్వింటాల్కు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, మండల వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ పత్రాలు తేవాలని ఆయన తెలిపారు, రైతులు విక్రయించిన ధాన్యానికి మూడు నుండి నాలుగు రోజులలో నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు, రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ సంతోష్ కుమార్,ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీ ఓ నరేష్, ఏపిఎం దుర్గాప్రసాద్, డి ఎం జి లాలూ నాయక్,సిసి లు శంకర్, రామస్వామి, శ్వేత, చేగుంట పంచాయతీ ఈవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జులు మమత, శిరీష,లలిత, తదితరులు పాల్గొన్నారు.

## చలో బస్ భవన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,అక్టోబర్ 9 మన వార్త :** అల్వాల్ అక్టోబర్ 9న బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన "చలో బస్ భవన్" పిలుపు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. టీఎస్ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వీధులకెక్కారు. అల్వాల్ ప్రాంతంలో కూడా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బస్ భవన్ వైపు ర్యాలీగా బయలుదేరే ప్రయత్నం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, మహమ్మద్ జావిద్, మహేష్ చేలిమల,ఢిల్లీ పరమేష్,అనిల్ కిషోర్ గౌడ్, సాజిద్,కూడా పోలీసులు నివాసం వద్దనే అరెస్ట్ చేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజలపై భారమయ్యే బస్సు ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలి. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది,అని స్పష్టం చేశారు. పోలీసుల చర్యలపై బీఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ప్రజా హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తే మేము ఊరుకోము అని హెచ్చరించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని బాధితుడికి అప్పగించిన





**–కోహెడ ఎస్సై అభిలాష్...**

**కోహెడ, అక్టోబర్ 9 మనవార్త రిపోర్టర్**
బంజేరుపల్లి గ్రామనికి చెందిన వ్యక్తి హుస్నాబాద్ నుండి కోహెడ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మొబైల్ ఫోన్ 30.7.2025 రోజున పోగొట్టుకోగ మరుసటి రోజున కోహెడ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సి ఈ ఐ ఆర్ పోర్టల్లో అప్లోడ్ చేయగా అట్టి ఫోన్ సమాచారం ఎక్కడ ఉందొ తెలుసుకొని గురువారం ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి కోహెడ ఎస్సై అభిలాష్ బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ పోయిన ఫోన్ తిరిగి ఇప్పించినందుకుగాను కోహెడ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు....

**–ధరిపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదారం మల్లేష్ , లక్మన్,కర్రోళ్ళ నరేష్ కాంగ్రెస్లో చేరిక..**



**చిన్న శంకరంపేట అక్టోబర్ 9 ( మన వార్త ప్రతినిధి )** ధరిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరుతున్నట్లు సీనియర్ నాయకులు మధారం మల్లేష్ తెలిపారు. గత 20 ఏళ్లు BRS పార్టీకి సేవలు అందించినా తగిన ప్రాధాన్యత లేదని,అభివృద్ధిలో సైతం ధరిపల్లి పై సవితి తల్లి ప్రేమ చూపించారని తెలిపారు. ఆయనతో పాటు లక్ష్మణ్ , కర్రోళ్ల నరేష్ , రాజు , రాములు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ మరియు సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిరాం రెడ్డి, అంజ గౌడ్,పెంట రెడ్డి, బాలేష,కయ్య వెంకట్,భిక్షపతి,రామయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు..

## బాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**నిజాంపేట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )**
నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,తండ్రి బాలరాజు గౌడ్, కు బ్రెయిన్ స్ట్రోక్ రాగా గురువారం వెంకటేష్ కుటుంబ సభ్యులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,పరామర్శించారు. అలాగే మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ తండ్రి షాపుద్దీన్,ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తాజా మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమరసేనారెడ్డి,కి ఆరోగ్య రీత్యా ఆపరేషన్ కావడంతో వారిని వారి కుటుంబ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రతి ఒక్క కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు,రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య, శ్రీనివాస్ నాయక్,రవి నాయక్, బన్నీ,రమేష్,గరుగుల శ్రీనివాస్,రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



**నిజాంపేట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )**
నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట మరియు రజాక్ పల్లి గ్రామాల్లో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం ఎ- గ్రేడ్ రకానికి క్వింటాల్ కి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 చెల్లిస్తుందని రైతులకి తెలియజేయడం జరిగింది. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మౌనిక , రమ్య , సీఈఓ శోభ మరియు రైతులు బాబు,కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులను సత్కరించిన పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ ఆర్గనైజేషన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 9 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులను పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. గురువారం పాత పాల్వంచలోని కొత్వా లస్వగృహంలో పిరమిడ్ సభ్యులు పౌర్ణమిధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల దంపతులను పిరమిడ్ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ సభ్యులు ఎలమద్ది నాగేశ్వరరావు,సుధాదేవి,సరస్వతి, చారుగుండ్ల కుసుమకుమారి,సత్యవతి, నరిగే.సుజాత,అరుణ,పసుమర్తిపద్మజ,లీల,గౌరీ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గాలిపల్లి పల్లె దవాఖానలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ....

**–టొబాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ ద్వారా అవగాహన...**

**–ప్రజలు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు...**



**ఇల్లంతకుంట,అక్టోబర్ 09 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామ పల్లె దవాఖానలో గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు ఆకస్మిక తనిఖీ చేసి అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం రోజు ప్రారంభమైన టొబాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ,పల్లె దవాఖానల్లో అందించే 12 రకాల హెల్త్ సర్వీస్ ప్యాకేజీలను,పాయింట్ ఆఫ్ కేర్ కింద 14 రకాల రక్తం,మూత్ర పరీక్షలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ప్రతి పల్లె దవాఖాన,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రారంభించిన కొత్త ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిల్వలు లేకుండా ప్రతీ మంగళవారం,శుక్రవారం డ్రై డే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పరిశుభ్రతే ఆరోగ్యానికి ఆయుధం,అని డాక్టర్ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్‌కుమార్,ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ,జిల్లా టీబీ మరియు ఎన్విబీ బిడిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత,ఇల్లంతకుంట వైద్యాధికారి డాక్టర్ జీవనజ్యోతి,గాలిపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్,వీసీసీఎం మేనేజర్ నవీన్,ఏఎన్ఎం కవిత,ఆశా వర్కర్లు భారతి,లక్ష్మీ,సరిత,అనిత తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ



**మునగాల అక్టోబర్ 09(మన వార్త ప్రతినిధి)**
మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి,22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్లు ను మునగాల ఎమ్మార్వో కార్యాలయానికి బహుకరించారు. ఈ ప్రింటర్లు జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా గురువారం దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నళిని దంపతులు, తహసిల్దార్ సరితకు అందజేశారు. కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్లు అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను,ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ నగేష్



**నిజాంపేట అక్టోబర్ 9( మన వార్త ప్రతినిధి )**
నిజాంపేట మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి ఆసం వెంకటేశ్వర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్,లు నామినేషన్ కార్యాలయం ఎన్నికల పోలింగ్ బూత్ లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల అధికారులకు అన్ని వసతులు కల్పించాలని ఎన్నికల విషయంలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఏపీవో శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి, రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే ఫైన్




**కోదాడ అక్టోబర్ 09(మన వార్త ప్రతినిధి)**
హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, పండ్ల షాపులు, కిరాణా షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానాలు విధిస్తామని కోదాడ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ హెచ్చరించారు. గురువారం కోదాడ పట్టణంలో ఆయన పలు దుకాణదారులు కు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కు బదులు బయోడిగ్రేడబుల్ కవర్లను మాత్రమే వాడాలని దుకాణా దారులకు సూచించారు. దుకాణాల యజమానులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని, లేనియెడల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలి...

**–బీజేపీ మండల అధ్యక్షులు జాలిగం రమేష్...**



**కోహెడ,అక్టోబర్ 09 (మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ పార్టీ నుండి జెడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై బీజేపీ మండల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ గురువారం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం వేంకటేశం ని పార్టీ పంపించడంతో హాజరై మాట్లాడుతూ కోహెడ మండలంలో ఎంపీపీ జెడ్పిటిసి తో పాటుగా మెజారిటీ సర్పంచ్ వార్డు మెంబర్స్ బీజేపీ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకొనేవిధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి కేంద్రమంత్రి బండి సంజయన్న వారికి బహుమతి గా అందించి కోహెడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొనెల ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కోహెడ మండలంలోని 13.ఎంపిటిసి స్థానాల్లో 27 గ్రామాల్లోని సర్పంచ్ స్థానాల్లో పార్టీ నుండి పెద్దఎత్తున యువకులు పార్టీ నాయకులు పోటీచేసేందుకు ముందుకు రావడం శుభసూచకం అని ఎన్నికలు ఎప్పుడు జరిగిన ఏ రకమైన రిజర్వేషన్లు ఆయా స్థానాల్లో వచ్చిన దానికి అనుగుణంగా ఇదే స్ఫూర్తితో కోహెడ మండలంలో కేంద్రమంత్రి బండి సంజయన్న దూతలుగా ప్రజలకు వారాదులుగా బిజెపి కార్యకర్తలు సమయస్ఫూర్తి ప్రదర్శించి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల,గ్రామస్థాయి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# నేటి బంద్ ను విజయవంతం చేయండి..




**–బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్...**

**దేవరకద్ర,అక్టోబర్09(మన వార్త ప్రతినిధి)** కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్లకుండా వివిధ రకాలుగా అడ్డంకులు సృష్టించి రిజర్వేషన్ అమలు కాకుండా రెడ్డి జాగృతి వాళ్ల చే పిటిషన్లు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా కోర్టులో పిటిషన్లు వేసి 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా హైకోర్టు నుండి స్టే రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ నేడు బంద్ కు పిలుపునిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపార సముదాయాలు,సినిమా హాలు,విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీల బందుకు సహకరించాలని అలాగే అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులు,కుల సంఘ నాయకులు,ప్రతినిధులు,విద్యార్థి సంఘ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బీసీ ల 42 బిల్లుకు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కోదాడ అక్టోబర్ 09(మన వార్త ప్రతినిధి)** గురువారం కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సెమినార్ లో కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం ఫలాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శాంతయ్య, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్0 9 (మనవార్త ప్రతినిధి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# బన్నాల ప్రవీణ్ పై 420 కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

**–నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ చేతిలో మోస పోయాం...**
**–పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు...**
**–ఉప్పల్ లో మాజీ నక్సల్స్ ఆవేదన.**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 9, మనవార్త.** చిల్కానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ పై 420 కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న ఒకప్పటి ఉప్పల్ మాజీ నక్సల్స్. పూర్తి వివరాల్లోకి వెళితే ఉప్పల్ మాజీ నక్సల్స్ మాట్లాడుతూ నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం. కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసపడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హోం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపించారు. భూ కబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరుతున్నారు. తమ ప్లాట్ లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



# మనోవేదనతో సిఆర్పిఎఫ్ జవాను బలవన్మరణం..



**జమ్మికుంట/హుజూరాబాద్, అక్టోబర్ 09( మన వార్త ప్రతినిధి):** మనోవేదనతో సిఆర్పిఎఫ్ జవాను బలవన్మరణం చెందిన సంఘటన హుజూరాబాద్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కాట్రపల్లి గ్రామానికి చెందిన పెరమండ్ల రాజ్ కుమార్( 38) జార?ండ్ స్టేట్ లో సిఆర్పిఎఫ్ లో ఉద్యోగం చేస్తుంటాడు. దసరా సెలవుల కోసమని స్వగ్రామానికి వచ్చాడు రెండు రోజులుగా మౌనంగా వుంటూ మనోవేదంతో బాధపడుతున్నాడు, తన భార్య పుట్టింటికి వెళ్లింది. మనోవేదనతో ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని చనిపోయినట్టు మృతుని తండ్రి భిక్షపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య రెండు సంవత్సరాల కూతురు వుంది. తన కూతురిని తన తల్లి దండ్రుల వద్ద పెరగాలని, మరణ వార్త తన తోటి సిబ్బందికి సమాచారం తెలపమని ఫోన్ నంబర్లను,పేర్లతో సూసైడ్ నోట్ రాశాడు. జగన్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

# ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా పునరంకితమవుదాం...



**–తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఫ్) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లగౌడ్...**

**జమ్మికుంట ,అక్టోబర్09( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఫ్) 15 ఏండ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జమ్మికుంట జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా టీపీఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లగౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యాన్ని సాధించే వైపుగా పునరంకితం అవ్వాల్సిన సందర్భం నేటికి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్ళు అవుతుంది. ఈ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40 ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది, సంభాషించింది, రగిలి పోయిందన్నారు. మొదటి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పుల్లో మరణించారు. ఆ తర్వాతి కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారన్నారు. 2004 లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమం పై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాడు. పార్లమెంటరీ రాజకీయ నాయకులకు కూడా అనేక పరిమితులు విధించాడు. ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలో స్తబ్దత ఏర్పడింది. ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయి ఉద్యమాలకు పూనుకున్నారు. అమరుడు కామ్రేడ్ గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతి యాత్రలు చేశారు. ఈ కాలంలోనే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హఠాత్ మరణం, కెసిఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో పెద్ద కదలికను తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మొదలు పెడుతున్నట్టు ప్రకటించి ఆ వెంటనే వెనక్కు తగ్గింది. ఈ సందర్భంలో మెరుపు వేగంతో విద్యార్థి జేఏసీ ఏర్పడింది తద్ అనుగుణంగానే రాజకీయ జేఏసీ కూడా ఉనికిలోకి వచ్చింది. ఈ పరిణామంతో మళ్లీ తెలంగాణ ఉద్యమంలో దోబూచులాట మొదలైంది. ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులు అందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఫ్) పురుడు పోసుకుంది. పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పని చేస్తూ వస్తుంది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలనే లక్ష్యంతో తన కార్యాచరణను రూపొందించుకుంది. అమరులు గద్దర్ ఆకుల భూమయ్య, మద్దిలేటి తదితరుల నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో టీపీఎఫ్ క్రియాశీల పాత్ర పోషించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కుల అమలు కోసం కూడా అనేక ఉద్యమాలను నిర్వహిస్తూ వస్తున్నది. దశాబ్దకాలంలో కెసిఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేకుండా టీపిఎఫ్ సంస్థ పోరాడింది. ఈ క్రమంలో కేసీఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి జైలు పాలు కూడా చేసింది. అయినప్పటికీ సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకొని ప్రజల్లో నేటికీ పనిచేస్తూనే ఉంది. మరో పక్కన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలను వేగంగా అమలు చేస్తూపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రజల భూములను ఆక్రమించి నిరాశ్రయులను చేస్తుంది. పర్యావరణాన్ని దెబ్బ తీసే విధానాలను రూపొందిస్తూ ముందుకు వెళుతుంది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక హక్కులు అడుగుతున్న రైతులను ఉద్యోగులను నిరుద్యోగులను బెదిరింపులకు గురిచేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే నేడు తెలంగాణ ప్రజాఫ్రంట్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు సమావేశాలు జెండా ఎగురవేత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అందాల అంజన్న తో పాటు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# ఎన్ఎస్పీ కాల్వలో గుర్తు తెలియని వ్యక్తి శవం..



**మునగాల అక్టోబర్ 09 (మన వార్త ప్రతినిధి)** మునగాల మండలం బరాకత్‌గూడెం శివారులో గురువారం ఉదయం ఎన్ఎస్పీ లెఫ్ట్ కెనాల్‌లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం తేలింది. ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్థానికులకు కాల్వలో శవం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. మునగాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని బయటకు తీశారు. సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి బట్టతలతో ఉన్నట్లు గుర్తించారు. శవాన్ని కోదాడ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ వ్యక్తిని గుర్తించినవారు మునగాల పోలీసులను సంప్రదించవలసిందిగా అధికారులు తెలిపారు...

## రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

–ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి...
–గన్ని సంచులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయి...
–జిల్లా కలెక్టర్ ఎం. హరిత...
–ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష...



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ –09 ( మన వార్త ప్రతినిధి )** రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యమని కలెక్టర్ ఎం. హరిత స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ 2025–26 ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, రవాణా, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించా మని, ఈ సీజన్లో దాదాపు 2,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా గ్రామాల్లో వరి కోతలు మొదలు అయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం కేంద్రాలకు ఎలా తరలించాలి? తేమ శాతం వివరాలు తెలిపి టోకెన్లు ఇవ్వాలని ఆదేశించారు. సన్న ధాన్యాన్ని నిర్ధారించి, దాని వివరాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం సేకరణ, రైతుల వివరాల నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా, లారీలు ఇతర ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో 144, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కలిపి మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుబాటులో పరికరాలు జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. టార్పాలిన్లు 7592, తూకం వేసే యంత్రాలు 764, ప్యాడీ క్లీనర్లు 731, తేమ శాతం చూసే మెషిన్లు 603, గ్రైన్ కాలిపర్స్ 270 ఇతర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి తనిఖీ..



**జమ్మికుంట, అక్టోబర్ 09( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ , డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,ఫార్మసీ రూమ్ ను,లేబర్ రూమ్ ను, రికార్డులను పరిశీలించారు.ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి,లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి.టీబి వ్యాధి నిర్ధారణ కొరకు క్యాంపు లు పెట్టి నమూనాలను సేకరించాలి. అవసరం అనుకున్న వారికి ఎక్సేరే తీయించాలి.ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ పాల్గొనేలా చూడాలని,.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బీపీ,షుగర్ మందులు ప్రైవేటుగా వాడేవారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని తద్వారా వారిని ఆర్థిక భారం నుంచి తప్పించవచ్చని, ప్రభుత్వ మందులు సమర్ధవంతంగా పనిచేస్తాయని, ఏ బీ హెచ్ ఏ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని సిబ్బందికి చెప్పారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ అధికారి సాయికుమార్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహ్లాద్ మరణం తీరని లోటు..



**జమ్మికుంట, అక్టోబర్ 09( మన వార్త ప్రతినిధి):**
ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గకుండా మున్సిపల్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తింపు పొందడానికి కృషిచేసి, టీ ఎన్ జీ ఓ ఎస్ యూనియన్ అనుబంధ సంస్థ గా గుర్తింపు చేసిన యూనియన్ వ్యవస్థపాక నేత ప్రహలాద్ మరణించిన సందర్భంగా జమ్మికుంట పురపాలక సంఘ కార్యలయంలో ఆయన చిత్రపటానికి సిబ్బంది పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించి ఘన నివాళులు అర్పించారు.వారి ఆత్మకు, శాంతి కలగాలని, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రహాలద్ సేవలు ప్రతి మునిసిపల్ ఉద్యోగి మరువకూడదని వారి కృషి వల్లనే మునిసిపల్ ఉద్యోగులకు యూనియన్ అనే ఒక ప్లాట్ ఫామ్ లభించిందని, ఇతర ప్రభుత్వ ఉ ద్యోగులతో పాటు ట్రెజరీ ద్వారా జీతాలు పొందు తున్నారని, తమ హక్కులు సాధించుకోగలుగుతున్నామని చెప్పారు.ఈ కార్యకమములో వికాస్ ఏఈ, జెయవో రాజ శేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, బిసి లు, వార్డ్ ఆఫీసీసర్స్,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈటల చెప్పిందే నిజమైంది



**ఇల్లంతకుంట ,అక్టోబర్ 9 (మనవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు దబ్బెట రాజు ప్రకటనలో మాట్లాడుతూ ఎన్నికలు ఇప్పట్లో జరగవు అభ్యర్థులు ఆగం కావద్దు, అనవసర ఖర్చులు పెట్టొద్దు అని ముందే హెచ్చరించిన ఈటల రాజేందర్ చెప్పిందే నిజమైంది. దీంతో అంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ లుగా పోటీకి సిద్ధమైన అభ్యర్థులు ఖర్చుల విషయంలో జాగ్రత్త పడి లక్షలాది రూపాయలు మిగుల్చుకున్నారు. ఎన్నికల వాయిదా పడడంతో ఈటల రాజేందర్ కు ఆశావాహులంతా ధన్యవాదాలు తెలుపుతున్నారు అని అన్నారు. ఈటల మమ్మల్ని ఆదుకున్న దేవుడు అంటున్నారని అన్నారు. ఈటల రాజేందర్ ముందే వాస్తవం చెప్పి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ విషయంతో ఈటల ఆలోచన విధానం ఎలా ఉంటుందో మరోసారి నిదర్శనంగా నిలిచింది.

## పోషణ్ మాసోత్సవం సందర్భంగా అంజుపాక పంచాయతీలో గర్భిణీలకు సీమంతం



**–చిన్నారులకు అక్షరాభ్యాసం..**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 9, మన వార్త ప్రతినిధి** కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశ్యాలకు అనుగుణంగా పోషణ్ మాసోత్సవం ఘనంగా కొనసాగుతోంది. పోషకాహారం ప్రాముఖ్యత, తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణపై గ్రామీణ స్థాయిలో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు భాగంగా, దుమ్ముగూడెం మండలంలోని అంజుపాక పంచాయతీలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గర్భిణీలకు సాంప్రదాయ రీతిలో సీమంతం కార్యక్రమం నిర్వహించగా, పాఠశాల వయస్సు ఉన్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను అందజేసి, గర్భధారణ దశలో తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యత, జననానికి ముందు జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పంచాయతీ కార్యదర్శి ఎం. సంధ్య మాట్లాడుతూ“దుమ్ముగూడెం మండలం సురక్షిత ప్రసవాలలో జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా మొదటి స్థానంలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మండలంలో ఏ గర్భిణీ స్త్రీ కూడా పౌష్టికాహార లోపంతో ఉ ఒడకూడదు. అందుకోసం అంగనవాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పర్యవేక్షణ కొనసాగుతోంది” అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి. రాజేశ్వరి మాట్లాడుతూ“పోషకాహారం తల్లి మరియు శిశు ఆరోగ్యానికి ప్రధాన స్థంభం. గర్భిణీలు పచ్చి కూరగాయలు, పాలు, పప్పులు, రాగి, జొన్న వంటి సంపూర్ణ ఆహారం తీసుకోవాలి. అలాగే, సమయానికి టీకాలు, రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు కొర్స విజయలక్ష్మి, కోడి విజయలక్ష్మి, క్రాంతి, రమ దేవి, గ్రామస్తులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. గర్భిణీలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారులకు విద్యాభ్యాసంలో విజయవంతం కావాలని ఆశీస్సులు అందజేశారు.

## నష్టాల నుంచి లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలను అధిగమించి.. లాభాల్లోకి దూసుకెళ్లాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,900 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,667.68 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,247.73 పాయింట్లను తాకింది. చివరకు 398.45 పాయింట్ల లాభంతో 82,172.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 135.65 పాయింట్లు పెరిగి 25,181.80 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.75శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడినవి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లాభపడ్డాయి. టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సీఈవో రాజీనామాతో ఓస్వాల్ ఆగ్రో మిల్స్ షేర్లు 3శాతం పడిపోయాయి. 1.2 మిలియన్ షేర్ల బ్లాక్ డీల్‌తో టాటా స్టీల్ షేర్లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. రూ.144 కోట్ల విజేత ప్రాజెక్ట్‌తో గరుడ కన్స్ట్రక్షన్ షేర్లు 5శాతం పెరిగాయి. రూ.303 కోట్ల విలువైన ఎగుమతి ఆర్డర్‌లతో హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు. రూ.290 కోట్ల ఈపీసీ ప్రాజెక్ట్‌ను దక్కించుకోవడంతో జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ షేర్లు 3.5శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్యూ2 ఆదాయం 6.5శాతం పెరిగినప్పటికీ సెంకో గోల్డ్ షేర్లు 4శాతం పతనం కాగా.. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ షేర్లు 4శాతం పెరిగాయి. హిందుస్తాన్ కాపర్, టాటా స్టీల్, ఎటర్నల్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉషా మార్టిన్, ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 120 కి పైగా స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి. ఇక రూపాయి ప్రతికూలంగా ట్రేడవుతున్నది. ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 4 పైసలు తగ్గి 88.79 వద్ద ముగిసింది.

## నెఫ్రోప్లస్ 500 క్లినిక్స్


డయాలసిస్ కేంద్రాల నిర్వహణ సంస్థ నెఫ్రోప్లస్ దూకుడు పెంచింది. భారత్‌తోపాటు నేపాల్, ఫిలిప్పీన్స్, ఉజ్బేకిస్తాన్‌లలో తన క్లినిక్స్‌ల సంఖ్యను 500కి పెంచుకున్నట్టు తాజాగా ప్రకటించింది. 2010లో తన తొలి క్లినిక్‌ను ప్రారంభించిన సంస్థ..కేవలం 15 ఏండ్లలోనే ఈ కీలక మైలురాయికి చేరుకోవడం విశేషం. ప్రస్తుతం ఈ నాలుగు దేశాల్లో ప్రతియేటా 33 వేలకు పైగా రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నది. నిధుల సేకరణకోసం సంస్థ ఐపీవోకి రావడానికి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ఇటీవల దరఖాస్తు చేసుకున్నది. ఇందుకు సంబంధించి సెబీ ఇప్పటి వరకు అనుమతినివ్వలేదు. దేశవ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో 125 క్లినిక్‌లను నిర్వహిస్తున్న సంస్థ..218 క్లినిక్స్‌లను తృతీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేసింది. 1,642 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సంస్థ%ా%132 డయాలసిస్ టెక్నిషన్లకు శిక్షణ కూడా ఇస్తున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.755.81 కోట్ల ఆదాయంపై రూ.67.1 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఐపీవో ద్వారా సేకరించనున్న నిధుల్లో రూ.129 కోట్లను 167 నూతన డయాలసిస్ సెంటర్లను నెలకొల్పడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది.ఎస్ఈఐఎల్ ఎనర్జీకి గోల్డెన్ పీకాక్ అవార్డు హైదరాబాద్, అక్టోబర్ 8: దేశంతో విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ మరో ప్రతిష్ఠాత్మక అవార్డును సొంతం చేసుకున్నది. ప్రస్తుత సంవత్సరానికిగాను కార్పొరేట్ గవర్నెన్స్‌లో గోల్డెన్ పీకాక్ అవార్డు వరించింది. కార్పొరేట్ గవర్నెన్స్‌లో సంస్థ మెరుగైన ప్రమాణాలు పాటించినందుకుగాను ఈ అవార్డు లభించిందని కంపెనీ సీఈవో జన్మేజయ మహాపాత్ర తెలిపారు. ఈ అవార్డును ఇటీవల లండన్‌లో జరిగిన ఐవోడీ ఇండియా 2025 వార్షిక సమావేశంలో ఆయన అందుకున్నారు.

# శరీరాన్ని సైతం చల్లబరిచే ఆకులు..!



వేసవికాలం వచ్చిందంటే చాలు చాలా మంది ఉక్కపోతతో భయపడుతూ ఉంటారు.. ముఖ్యంగా శరీరం అంతా చాలా వేడిగా మారిపోతూ ఉంటుంది. దీంతో అనేక రకాల సమస్యలను కూడా మనం ఎదుర్కోవలసి ఉంటుంది.ఒకవేళ ఏ ఇంట్లోనైనా సరే చిన్నపిల్లలు ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలి.. ముఖ్యంగా వేసవికాలం అంటే చెమట , చమటకాయలతో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.. ముఖ్యంగా సమ్మర్లో చల్లగా ఉండాలి అంటే ఎక్కువగా కూలింగ్ వాటర్ అసలు తాగకూడదు. దీనివల్ల శరీరం మరింత వేడెక్కుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. మనం ప్రతిరోజు ఉపయోగించేటువంటి వాటితోనే దురద చమటకాయలు వంటి వాటిని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొత్తిమీర అనేది మనం ఎక్కువగా వంటలలో ఉపయోగిస్తూ ఉంటాము. ఇది ఈ వేసవికాలంలో చల్లదనంగా ఉండేలా చాలా ఉపయోగపడుతుంది. కొత్తిమీర జ్యూస్ లేకపోతే మజ్జిగలో వీటిని వేసుకొని తాగడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి.అలాగే మన చుట్టూ దొరికేటువంటి ఆకులలో పుదీనా కూడా ఒకటి.. పుదీనా చెట్నీ, పుదీనా రైస్ తినడం వల్ల కూడా ఈ వేసవికాలంలో మంచి లాభాలు ఉంటాయి. పుదీనా జ్యూస్ ను నీటిని తాగడం వల్ల శరీరం చాలా కూల్ గా మారుతుంది. మన పూర్వపు నుంచి ఎన్నో దశాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్న వేపాకు చెట్టుకి చాలా ప్రాధాన్యత ఉంది.. వేప చెట్టులోని ప్రతిభాగం కూడా మనకు చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండేటువంటి యాంటీ బ్యాక్టీరియల్ ఇతరత్ర గుణాలు కూడా మన శరీరానికి చాలా ఉపయోగపడతాయి. శరీరం పైన ఉండేటువంటి చెడు బ్యాక్టీరియాను సైతం తొలగించడానికి ఈ వేపాకు చాలా ఉపయోగపడుతుంది.. వేపాకు నీటితో స్నానం చేయడం వల్ల శరీరం కూడా చాలా చల్లగా ఉంటుందట. ఇలా స్నానం చేయడం వల్ల కూడా అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు.. ముఖ్యంగా చెమటకాయలు దురద వంటివి దరి చేరవని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఈ పండు వ్యాధులని తగ్గిస్తుంది?



మల్బరీ పండు ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ–ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది.మల్బరీలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి లభిస్తాయి. ఈ రెండూ చర్మానికి చాలా మేలు చేస్తాయి. యాంటీ–ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్య సంకేతాలు త్వరగా చర్మంపై కనిపించవు. ఇందులో ఉండే విటమిన్ సి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది..మల్బరీలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు అవసరం. ఫైబర్స్ కడుపులోని ఆహారం ప్రేగుల గుండా వెళ్ళడానికి సహాయపడతాయి. దీని కారణంగా మలబద్ధకం, ఉబ్బరం సమస్య ఉండదు.ఫైబర్, సమ్మేళనం మల్బరీలో కనిపిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాస్తవానికి, అవి రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేయడంలో సహాయపడతాయి. అందువల్ల చక్కెర స్థాయి పెరగదు. దీన్ని చిరుతిండిగా తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పండ్లు మీ గుండెను జాగ్రత్తగా కాపాడేందుకు సహాయపడతాయి. అవి కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె, ధమనులను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని కారణంగా గుండెపోటు, అథెరోస్క్లెరోసిస్, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది.ఎముకల బలానికి ఇనుము, కాల్షియం చాలా ముఖ్యమైనవి. ఈ రెండు పోషకాలు మల్బరీలో ఉంటాయి. కాబట్టి వీటిని తినడం వల్ల ఎముకలు బలహీనపడకుండా ఉంటాయి.ఈ మల్బరీస్ చిన్నగా కనిపించినప్పటికీ, మీ బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. వాటిలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో పదే పదే ఆకలి బాధతప్పుతుంది. అతిగా తినకుండా ఉంటారు. అంతేకాదు..మల్బరీలో కేలరీల పరిమాణం కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.మల్బరీలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, వాటిలో పాలీఫెనాల్స్ ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. అందువల్ల, మల్బరీ తినడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్లు మొదలైన వాటితో పోరాడటానికి, నివారించడంలో సహాయపడుతుంది.

# టీలో ఉప్పు కలుపుకొని తాగడం లాభమా?



చాలామంది ఉదయం లేవగానే కచ్చితంగా కాఫీ, టీ వంటివి తాగుతూ ఉంటారు.. ఎవరైనా చుట్టాలు వచ్చినా సరే కచ్చితంగా టీ ఆఫర్ అనేది చేస్తూ ఉంటారు.. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా తాగేటువంటి పానీయంగా కూడా టీ పేరు సంపాదించింది..అయితే మామూలుగా టీలో కాస్త చక్కెర కలుపుకొని తాగడం జరుగుతూ ఉంటుంది.. అయితే ఇప్పుడు తాజాగా టీ లోకి కొద్దిగా ఉప్పు కలుపుకొని తాగడం వల్ల కలిగేటువంటి ప్రయోజనాలు తెలిస్తే ఇక మీదట అలాగే తాగుతారని పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు. వాటి గురించి చూద్దాం శరీరంలో ఉండే రోగ నిరోధక శక్తి పెంచడంలో ఉప్పు చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది.ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా గొంతు ఇన్ఫెక్షన్ నుండి కూడా బయటపడేలా చేస్తుంది.ఉప్పులో ఉండేటువంటి కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఖనిజాలు శరీరానికి చాలా ముఖ్యము. అందుకే కొన్ని సందర్భాలలో ఉప్పుని వేసుకొని కొన్నిటిలోకి తినాల్సి ఉంటుంది.వేసవి కాలంలో శరీరం హైడ్రేట్ కాకుండా ఉండడానికి ఉప్పు చాలా ఉపయోగపడుతుంది.టీలో కాస్త ఉప్పు వేసుకొని తాగడం వల్ల శరీరానికి జింకు వంటి పోషకాలు అందుతాయి. ఇది చర్మాన్ని సైతం నల్లగా ఉన్న తొలగించడానికి మొటిమల నుంచి బయటపడేయడానికి ఉపయోగపడుతుంది.ఎక్కువ తలనొప్పితో ఇబ్బంది పడేవారు టీలో కాస్త ఉప్పు కలుపుకొని తాగడం వల్ల వెంటనే ఉపశమనాన్ని పొందవచ్చు. అలాగే మనసు కూడా చాలా ప్రశాంతంగా రిలీఫ్ గా అవుతుంది.టీ లోకి కాస్త ఉప్పు వేసుకోవడం వల్ల రుచి మరింత పెరుగుతుందని చెప్పవచ్చు. అలాగే ఉప్పులో ఎలక్ట్రోలైట్ అనేది కచ్చితంగా ఉంటుంది ఇది మన శరీరానికి చాలా ఉపయోగపడుతుందట. ఉప్పు జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచడానికి చాలా ఉపయోగపడుతుంది. ఇది మన శరీరా జీవక్రియ ప్రక్రియలో కూడా చాలా సహాయపడుతుంది. అయితే ఈసారి టీ తాగేటప్పుడు కాస్త ఉప్పు వేసుకొని తాగడం మంచిది.

# ఖాళీ కడుపుతో ఈ ఫుడ్ తింటున్నారా..




రోజు ఉదయాన్నే తీసుకునే అల్పాహారం ఆరోగ్యంగా ఉండాలని అందరికీ తెలుసు. ఎందుకంటే ఉదయాన్నే మన కడుపు ఖాళీగా ఉంటుంది. అలాంటి సమయంలో మనం ఏది తిన్నా అది నేరుగా మన జీర్ణ వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది.ఉదయపు భోజనం రోజు మొత్తంలో చేసే పనికి శక్తినివ్వడమే కాకుండా ఆరోగ్యంగా ఉండడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పోషకాహారం అధికంగా ఉండే, తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాన్ని తినడం మీ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం వల్ల అసిడిటీకి కారణమవుతుంది. దీని కారణంగా మీరు రోజంతా ఇబ్బంది పడవచ్చు. ఉదయం నిద్రలేచిన తర్వాత ముందుగా నీటిని తాగి రోజును ప్రారంభించడం మంచిది. ఎందుకంటే ఇది శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. అలాగే మరికొన్ని ఆహారాలను దూరంగా పెట్టవలసి ఉంటుంది. మరి ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఏమి తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. టీ – కాఫీ సంస్కృతి: భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా టీ, కాఫీ ప్రియులకు కొదవలేదు. ప్రజలు ఉదయం బద్ధకాన్ని వదిలించుకోవడానికి ఒక కప్పు స్ట్రాంగ్ టీ లేదా కాఫీతో తమ రోజును ప్రారంభించేందుకు ఇష్టపడతారు. అయితే, ఖాళీ కడుపుతో టీ, కాఫీ తాగడం వల్ల కడుపులో యాసిడ్ పరిమాణం పెరుగుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్కు కారణమవుతుంది. దీని కారణంగా గుండెల్లో మంట, పుల్లని త్రేనుపు, కడుపు నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.రొట్టెలు, చక్కెర..: ప్రజలు ఉదయం అల్పాహారంలో బ్రెడ్, పేస్ట్రీలు లేదా తీపి పదార్థాలు తినకూడదు. వాస్తవానికి, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, తీపి పదార్థాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవచ్చు. దీని కారణంగా మీరు మధ్యాహ్న భోజనానికి ముందే నీరసంగా ఉండటం ప్రారంభిస్తారు. పగటిపూట శక్తినిచ్చే ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవాలి.ఆయిల్ ఫుడ్..: భారతీయుల ఇళ్లలో ఉదయం పూరీ భాజీ, బంగాళదుంపలు, కాలీఫ్లవర్ పరాటాలు, పకోడాలు ప్రజలకు ఇష్టమైన అల్పాహారం. కానీ కొవ్వు పదార్థాలను ఖాళీ కడుపుతో తినడం అస్సలు మంచిదికాదు. దీని వల్ల వికారం, కడుపులో గ్యాస్ మొదలైన సమస్యలు ఏర్పడవచ్చు. బదులుగా, మీరు అల్పాహారం కోసం గంజి, ఓట్మీల్, గుడ్లు వంటి వాటిని ఎంచుకోవాలి.మసాలా దినుసులతో స్పైసి ఫుడ్స్..: చాలామంది స్పైసీ వంటకాలను ఇష్టపడతారు. కానీ ఖాళీ కడుపుతో స్పైసీ ఫుడ్ తినడం మీ జీర్ణవ్యవస్థకు హానికరం. కారంగా ఉండే ఆహారాన్ని ఇష్టపడే వారిలో మీరు కూడా ఒకరైతే, ఉదయం ఖాళీ కడుపుతో తినకుండా ఉండండి. దీనికి బదులుగా తేలికపాటి మసాలాలు, తక్కువ నూనెతో చేసిన ఆహారాన్ని తినండి.

## 'గత వైభవ'లో నాలుగు విభిన్న కథలు - నవంబర్ 14న విడుదల



ఎస్.ఎస్. దుశ్యంత్, అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటించిన లిలి'గత వైభవ'లిలి చిత్రం నవంబర్ లిలి14న థియేటర్లలో విడుదలకు సిద్ధమైందిలిలి. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ నిర్మాణంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రంలోని లిలి'వర్ణమాల'లిలి పాటను తాజాగా రిలీజ్ చేశారు. హీరో దుశ్యంత్ మాట్లాడుతూ, లి"ఈ సినిమాకి సుని గారు దర్శకత్వం వహించటం అదృష్టంగా భావిస్తున్నాను. హిస్టరీ, మైథాలజీ, సనాతన ధర్మ అంశాలు కలిసి అద్భుతమైన స్క్రిప్ట్‌గా మారాయి. తెలుగు, కన్నడ భాషల్లో సమాంతరంగా తీశాం."అని తెలిపారు. హీరోయిన్ లిలిఅశికా రంగనాథ్లిలి మాట్లాడుతూ, లి"ఇది నా కెరీర్‌లోనే అత్యంత డిఫరెంట్ ఫిల్మ్. ఈ సినిమాలో లిలినాలుగు భిన్న కథలులిలి మిళితమై ఉంటాయి. ఇదే నా మొదటి కన్నడ సినిమా తెలుగులో రిలీజ్ అవ్వడం ప్రత్యేకమైన ఆనందం."లి అని పేర్కొన్నారు. దర్శకుడు లిలిసునిలిలి మాట్లాడుతూ, లి"ఫాంటసీ మైథాలజికల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేట్రికల్ అనుభూతి కోసం నిర్మించాం. ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లలో చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం."లి అని అన్నారు. ప్రొడ్యూసర్ లిలిదీపక్ తిమ్మప్పలిలి, లి"ఈ సినిమా కోసం జట్టు చాలా కష్టం చేసింది. కంటెంట్ నచ్చితే ప్రేక్షకులు ఎప్పటిలాగే ఆదరిస్తారని ఆశిస్తున్నాం."లి అన్నారు. సింగర్ లిలిఅనురాగ్ కులకర్ణిలిలి, లి"'వర్ణమాల' పాట బాగా వచ్చిందని భావిస్తున్నాను. మంచి సినిమాను సెలబ్రేట్ చేయడం మన తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకతఈ సినిమాకీ అదే అభిమానం లభించాలని కోరుకుంటున్నాను."లి అని వివరించారు.

## వెంకటేశ్ - త్రివిక్రమ్ కాంబో కోసం మ్యూజిక్ ప్లాన్ మార్పు





'నువ్వు నాకు నచ్చావ్' తర్వాత మళ్లీ తెరపైకి రాబోతున్న వెంకటేశ్ – త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లిలి ఇప్పటికే మంచి హైప్‌ను సొంతం చేసుకుంది. ఇటీవల గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు త్రివిక్రమ్ చిత్రాలంటే దేవీ శ్రీ ప్రసాద్లిలి లేదా ఎస్ థమన్ మ్యూజిక్ అందించడం పక్కన పెట్టలేని ఫ్యాక్ట్. అయితే ఈసారి దర్శకుడు రూట్ మార్చాలని నిర్ణయించుకున్నట్లులిలి సమాచారం. సంప్రదాయ మ్యూజిక్ పార్ట్‌నర్లకు విరామం ఇస్తూ, కొత్త మ్యూజిక్ సౌండ్‌తో ప్రేక్షకులకు ఫ్రెష్ అనుభూతి కలిగించాలని త్రివిక్రమ్ భావిస్తున్నాడు. వ్యతిరేకంగా కాకుండా లిలిపాన్ ఇండియా లెవెల్ సౌండ్ ట్రాక్ కోసం ఈసారి లిలి'యానిమల్' మూవీ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్లిలి పేరును పరిగణనలోకి తీసుకున్నట్లు ఫిలింనగర్ టాక్. యూత్‌లో క్రేజ్ ఉన్న ఈ సంగీత దర్శకుడు వెంకటేశ్ ఇమేజ్‌కి తగ్గట్టుగా రౌడీ, మాస్, ఎమోషన్ మిక్స్‌డ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లిలి ఇవ్వగలడని యూనిట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ ఎంపిక అయ్యే అవకాశంలిలి ఉన్నట్టు సమాచారం. 'కాంతారా' సినిమాతో పాప్యులారిటీ సాధించిన ఆమెకు ఈ ప్రాజెక్ట్ ఒక పెద్ద అవకాశం అవుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన త్వరలోనే విడుదల కానుంది. మరోవైపు త్రివిక్రమ్, అల్లు అర్జున్‌తో మహోన్నత స్థాయి మైథలాజికల్ ప్రాజెక్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రాజెక్ట్ ముందుకు సాగకముందే, వెంకటేశ్ చిత్రాన్ని పూర్తి చేయాలని డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నాడని సమాచారం.

## విశాఖలో వర్షం... ఆలస్యంగా భారత్, దక్షిణాఫ్రికా వరల్డ్ కప్ మ్యాచ్



విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా మహిళల జట్ల మధ్య జరగాల్సిన ప్రపంచకప్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడ్డాడు. అయితే, కాసేపటికే వాతావరణం అనుకూలించడంతో ఓవర్ల కుదింపు లేకుండానే పూర్తి మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో వర్షం మొదలవడంతో మ్యాచ్ నిర్వహణపై ఆందోళన నెలకొంది. షెడ్యూల్ ప్రకారం 2:30 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా, చిరుజల్లుల కారణంగా అది సాధ్యపడలేదు. అయితే, ముందుగానే అప్రమత్తమైన గ్రౌండ్ సిబ్బంది వెంటనే మైదానాన్ని కవర్లతో కప్పివేశారు. సుమారు 30-35 నిమిషాల పాటు వర్షం కురిసింది. వర్షం ఆగిపోయిన తర్వాత, సూపర్ సాపర్లతో మైదానాన్ని సిద్ధం చేసే పనులను సిబ్బంది వేగవంతం చేశారు. అనంతరం అంపైర్లు రెండుసార్లు, మొదట 2:45 గంటలకు, ఆ తర్వాత 3:10 గంటలకు మైదానాన్ని పరిశీలించారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, మ్యాచ్‌ను 4 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. ఈ ప్రపంచకప్‌లో ఈ మ్యాచ్ ఇరు జట్లకు అత్యంత కీలకం. తొలి రెండు మ్యాచుల్లో గెలిచి జోరు మీదున్న భారత జట్టు, తమ విజయ పరంపరను కొనసాగించాలని చూస్తోంది. మరోవైపు, తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైన దక్షిణాఫ్రికా జట్టు, ఈ మ్యాచ్‌లో గెలిచి టోర్నీలో పట్టు సాధించాలని భావిస్తోంది. ఆటగాళ్లు ఇప్పటికే వార్మప్ పూర్తి చేసుకుని కీలక పోరుకు సిద్ధమయ్యారు.

## టైటాన్స్ పాంచ్ పటాకా

**-46-29తో హర్యానాపై ఘన విజయం..**

చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతున్నది. బుధవారం జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 46-29తో హర్యానా స్టీలర్స్‌ను చిత్తుగా ఓడించింది. తన వందవ పీకేఎల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ భరత్ హుడా ఏకంగా 20 పాయింట్లతో చెలరేగి జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ప్రిక్వార్టర్స్‌కు తరుణ్ బీ అన్మోల్ సంచలనం ఆర్కిటిక్ ఓపెన్ ఫిన్‌లాండ్: బీడబ్ల్యూఎఫ్ ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 ఈవెంట్‌లో హైదరాబాదీ యువ షట్లర్ తరుణ్ మన్నెపల్లి ప్రిక్వార్టర్స్‌కు చేరాడు. ఫిన్‌లాండ్‌లో




జరుగుతున్న ఈ టోర్నీలో తరుణ్.. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో 11-21, 21-11, 22-20తో తనకంటే మెరుగైన ర్యాంకు కల్గిన ఏడోసీడ్, ప్రపంచ 14వ ర్యాంకర్ తౌమ జూనియర్ పొపొవ్ (ఫ్రాన్స్)కు షాకిచ్చాడు. మహిళల సింగిల్స్‌లో యువ సంచలనం అన్మోల్ ఖర్బ్ సంచలన ప్రదర్శన చేసింది.

## ఈనెల 15న ఆసీస్‌కు టీమ్‌ఇండియా




న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా పర్యటనకు భారత క్రికెట్ జట్టు ఈనెల 15న బయల్దేరి వెళ్లనుంది. ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్ ఈ నెల 19వ తేదీ నుంచి మొదలుకానుండగా, 15న రెండు బ్యాచ్‌లుగా టీమ్‌ఇండియా క్రికెటర్లు ప్రయా ణం కానున్నారు. బిజినెస్ క్లాస్ టికెట్ల అందుబాటును దృష్టిలో పెట్టుకుని క్రికెటర్లు వెళ్లే అవకాశముందని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 10 నుంచి 14వ తేదీ వరకు భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగనుంది. కంగారూలతో వన్డే సిరీస్‌కు ఎంపికైన రోహిత్‌శర్మతో పాటు వైస్‌కెప్టెన్‌గా ప్రమోట్ అయిన శ్రేయాస్ అయ్యర్, విరాట్‌కోహ్లీ మరి కొంత మంది క్రికెటర్లు తొలి వన్డేకు వేదికైన పెర్త్‌కు వెళ్లనున్నారు. 2027 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకున్న సెలెక్టర్లు రోహిత్‌శర్మను కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ శుభ్‌మన్‌గిల్‌కు పగ్గాలు అప్పగించిన సంగతి తెలిసిందే. ఆసీస్‌తో మూడు వన్డేలు ముగిసిన వెంటనే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ మొదలుకానుంది.టీమ్‌ఇండియాకు గంభీర్ డిన్నర్:టీమ్‌ఇండియా క్రికెటర్లకు చీఫ్ కోచ్ గౌతం గంభీర్ బుధవారం డిన్నర్ ఇచ్చాడు. విండీస్‌తో రెండో టెస్టుకు ముందు ఢిల్లీలోని రాజిందర్‌నగర్‌లో ఉన్న తన నివాసంలో ప్లేయర్లకు ఆతిథ్యమిచ్చాడు. ఆసీస్ పర్యటనకు ముందు క్రికెటర్లంతా గంభీర్ నివాసంలో కలుసుకుని సందడి చేశారు.

## బ్యాడ్మింటన్ గ్రాండ్ ప్రిక్స్‌కి సాయికుమార్ సెట్స్ రెడీ!




భారత యువ బ్యాడ్మింటన్ స్టార్ సాయికుమార్, ఆసియా బ్యాడ్మింటన్ గ్రాండ్ ప్రిక్స్‌లిలి (అక్టోబర్ 15 నుంచి ప్రారంభం) కోసం హై-ఇంటెన్సిటీ ట్రైనింగ్ క్యాంప్‌లోలిలి పాల్గొంటున్నాడు. టీమ్‌ఇండియా కోచ్‌లు ప్రత్యేకంగా లిలిస్మాష్ పవర్ ర్యాలీ కంట్రోల్‌లిలి పై శిక్షణ ఇస్తున్నారు.కోచ్ స్టేట్‌మెంట్: "సాయికుమార్ ఫిట్‌నెస్ స్థాయి అద్భుతంగా ఉంది. ఈ ఫార్మ్ ఉంచుకుంటే మెడల్ టాప్ కంటెండర్ అవుతాడు" అని భారత జట్టు సహాయ కోచ్ తెలిపారు.టోర్నీ స్పెషల్ పాయింట్స్:తేదీ: అక్టోబర్ 15 నుంచి, స్థలం: కౌలాలంపూర్, మలేషియా కేటగిరీ: పురుషుల సింగిల్స్ – ఇండియా హోప్ ప్లేయర్ ,స్పీడ్ టెస్ట్ రికార్డ్: 378 శిక్షణ సర్వ్ – ట్రయల్‌లో రికార్డు!సాయికుమార్ రియాక్షన్: దేశాన్ని ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది అంటే గర్వంగా ఉంది. ఈ సారి ఫలితం చూపిస్తాలిలి" అంటూ ధైర్యంగా చెప్పారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com